# తెలుగు సాహిత్యంలో చెరగని ముద్ర శీలవీర్రాజు




సమావేశంలో మాట్లాడుతున్న రచయిత నాగేశ్వరం శంకరం

రవీంద్ర భారతి, అక్టోబర్ 14(ఆంధ్రప్రభ) : వచన కవిత్వ కథలకు మార్గదర్శి అయినా శీలవీర్రాజు తెలుగు సాహిత్యంలో చెరగని ముద్ర అని ప్రముఖ రచయిత నాగేశ్వరం శంకరం పేర్కొన్నారు. ఈమేరకు రవీంద్రభారతిలో సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో తెలుగు సాహిత్యంలో మర్చిపోలేని సృజనాత్మకత రచనలు అందించిన సాహితీకారుల స్మృతి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా నా దృష్టిలో ప్రసిద్ధ రచయిత శీలవీర్రాజు జీవితం రచనలపై ప్రముఖరచయిత నాగేశ్వరం శంకరం ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ... శీలం వీర్రాజు సౌందర్య పోషకుడు, ప్రకృతి అన్వేషకుడు, సౌహృదయ స్నేహశీలి అని కొనియాడారు. నగర జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకొని మళ్లీ వెలుగు అనే కావ్యంగా చక్కగా మలిచారన్నారు. తన ఆత్మ కథను పడుగు పేకల మధ్య జీవితం పేరుతో రచించిన గొప్ప కవి అన్నారు. విద్యార్థి దశలో బతుకుబాట అనే నవలలను రాసారన్నారు. కందుర్తి తర్వాత వసన కవిత్వానికి కర్త,కర్మ, క్రియగా ఉంటూ ముందుకు తీసుకుని వెళ్లారని ప్రశంశించారు.' నందిని సిద్ధారెడ్డి, ఎం.కిషోర్, ఎస్.రఘు, శిఖామణి, షీలా సుభద్రాదేవి, ఎంవి రామిరెడ్డి, సమ్మెట నాగమల్లేశ్వర రావు, డాక్టర్ నాగసూరి వేణుగోపాల్, అమరవాది నీరజ, ప్రొఫెసర్ చెన్నకేశవరెడ్డి, మద్దిరాజు ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.